# పెళ్ళిచూపులు

డా॥ మలయశ్రీ




క్రేన్ కథోత్సవం - 2006
కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

**అ**తడు ఆమె అందాన్ని చూస్తున్నాడు.

ఆమె అతన్ని ఒకే ఒకసారి పరిశీలనగా చూసింది. సరే అనుకుంది. అతని ప్రశ్నకోసం ఎదురు చూస్తున్నది. అతడు ఎంతకూ మాట్లాడుటలేదు.

"అడగరేం?" ఆమే అడిగింది.

"ఏమడగాలి?"

"ఏదైనా?"

"..............."

"మరి, ఏకాంతంగా మాట్లాడాలని ఎందుకన్నారు?"

"మరింత దగ్గరగా చూడొచ్చునని!"

"చూస్తిరా"

"ఊ"

"నచ్చినట్లేనా?"

"నేనో?" అతడడిగాడు.

"మీ నిర్ణయం చెప్పండి."

"లేడీస్ ఫస్ట్!"

"నచ్చలేదు." ఖచ్చితంగా అంది.

"ఆఁ! అందరూ నన్ను బాగున్నావంటారు. మరి, నేను మీకెందుకు నచ్చలేదబ్బా."

"అన్నదెవరు - ఆడవాళ్ళా, మగవాళ్ళా?"

"ఆడవాళ్ళు కూడా!"

"పెళ్ళయిన వాళ్ళా, పెళ్ళికానివాళ్ళా?"

"పెళ్ళికాని వాళ్ళు కూడ."

"మరి, వాళ్ళలో ఎవరూ పెళ్ళిచేసుకుందాం అనలేదా?"

"లేదు."

"ఎందుకు?"

"నేను కాదంటానని."

"ఎందుకు?"

"వాళ్ళకంటే నేను అందంగా ఉన్నానని."

"అదీ సంగతి!"

"అంటే - నేను బాగా లేనా?"

"ఎవరి కళ్ళకు వాళ్ళు బాగానే ఉంటారు లెండి."

"మా అమ్మా నాన్న కూడ నేను బాగున్నానంటారే."

కాకి పిల్ల కాకికి ముద్దు - అనబోయి ఔచిత్యం కాదని మాట ఆపింది - మార్చింది.

"ఎవరి వాళ్ళు వాళ్ళకు అందంగానే ఉంటారు!"

"నిజంగా నేను అందంగా లేనా?"

"అందం ప్రశక్తి కాదు మన ముందున్నది."

"ఏముంది మరి?"

"మీ ప్రశ్నలు."

"ఏమడగాలి."

"అదీ నేనే చెప్పాలా?"

"మీరే అడగండి."

"ఇది మరీ బాగుంది. సరే - అడుగుతా. జవాబులు చెప్పండి ఇక."

"సరే."

"మీరు సిగరెట్లు కాల్చుతారా?"

"ఉహు."

"జర్దా పాన్ నములుతారా?"

"ఉహు."

"మద్యం వంటివి పుచ్చుకుంటారా? చీట్ల పేక ఆడుతారా?"

"ఉహు - ఉహు"

"రెండుసార్లు అంటిరే?"

"ప్రశ్నలు రెండు కదా!"

"సరి! ఆఫీసుకు ఆలస్యంగా పోతారా?"

"పోను."

"ఆఫీసు నుంచి ముందుగా వెళ్ళివస్తారా?"

"రాను."

"లంచాలు తీసుకుంటారా?"

"తీసుకోను"

"దొంగలెక్కలు రాస్తరా?"

"రాయను."

"అమ్మాయిలను అదే వనిగా చూస్తారా?"

"ఊ" అని వెంటనే "ఉహు. ఇక చూడను" అన్నాడు.

"నన్ను పెళ్ళి చేసుకుంటారా?"

"ఉహు" అని "ఊ!" అన్నాడు వెంటనే.

ఆమె నవ్వింది ధ్వని రాకుండా. ఓరగా చూసింది అతన్ని, అతడు చూడకుండా, మళ్ళీ తానే అడిగింది.

"మీరేం కోరుకుంటున్నారు?"

"మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలని."

"ఊ ఏమిటి, మీరు నన్ను పెళ్ళి చేసుకోవాలనా?"

"మనం పెళ్ళి చేసుకుందామని."

"ఇంకా ఏం కోరుకుంటున్నారు?"

"పిల్లల్ని కందామని!"

"ఛత్ - మనసులోని మాట చెప్పండి."

"సుఖంగా జీవించాలని."

"ఎవరు?"

"నేను"

"ఏమిటీ?"

"మనం!"

కట్నం కానుకలు ఏమీ అడుగుటూ లేనందుకు ఆమె సంతోషించింది.

"ఇక మీరు అడగండి"

"ఏమడగాలబ్బా! మీకు ఇంటిపని వంటపని వచ్చా?" అన్నాడు.

"డ్యాన్సు, పాటలు, కుట్టుపని వచ్చా అని అడగరే"

"వచ్చా? చెప్పండి."


"ఏవీ రావు."

"ఎట్లా మరి? వంట కూడా చేయ రాంది."

"మీకూ రాదా?"

"రాదు, ఇంటిపని ఏదీ రాదు. చదువుకున్నా, ఉద్యోగం చేస్తున్నా."

"నేను చదువుకున్నా. ఉద్యోగం



ముంబాయి, ఆంధ్రమహిళాసభ ప్లాటినం జూబ్లీ సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఉగాది సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ రమేష్‌బాబు ప్రముఖ సీనియర్ మిమిక్రీ కళాకారుడు చిట్టూరి గోపీచంద్‌ను ఘనంగా సత్కరించినప్పటి చిత్రం.

చేస్తున్నా."

"అది తెలుసు. నేను మగవాన్ని."

"అది పాతకాలం"

"వంటరాంది ఎట్లా? ఏం తిందాం?"

"నేర్చుకుందాం!"

"నేను కూడానా? సరే!"

"ఎవరి జీతం డబ్బు వారికే. ఇంటి ఖర్చులు పొత్తులో ఇద్దరం చెరిసగం భరించి, మిగిలింది ఎవరి అకౌంట్‌లో వాళ్ళం బ్యాంకులో వేసుకుందాం."

"ఇదేమిటిది? భార్య జీతం భర్తకు ఇవ్వాలి కదా!"

"అది కుదరదు."

"పోనీ - నా జీతం మీకిస్తే కుదురుతుందా?"

"నేను తీసుకోను."

"నా జీతం నెలనెలా మా అమ్మకు ఇస్తున్నాను కదా."

"అది ఇన్నాళ్ళు. ఇక అది కుదరదు."

"వాళ్ళు నాకోసం ఖర్చు పెట్టిరికదా?"

"మా వాళ్ళు నాకోసం ఖర్చు చేయలేదా?"

"అదీ నిజమే! మరి, ఎవరి వాళ్లకు వాళ్ళం మన డబ్బు ఇచ్చుకుంటేనో."

"అదీ కుదరదు. అత్యవసరమై వాళ్ళు అడిగితే బదులుగా ఇవ్వవచ్చు."

"వడ్డీతో సహా తిరిగి వసూలు చేయవలెనా?"

"వడ్డీ వదిలేయవచ్చు."

"మరి, ఇవ్వకుంటే - "

"మరోసారి అడుగరు కదా."

"వాళ్ళు మనకు బోల్డు డబ్బు ఖర్చు చేసిరి. వాళ్ళకు డబ్బు అవసరం వచ్చి ఇబ్బంది అయితే మనం తోడ్ప డాలి కదా."

"అది అవ్వటికి మన వీలును బట్టి పట్టి చూద్దాం."

"ఇప్పుడు?" ఊరకే అడిగాడు.

"పెళ్ళి చేసుకుందాం!" ఆమె నిజమే చెప్పింది.

"చేసుకొని ఏం చేద్దాం?" గడుసు ప్రశ్న.

"వేరు కాపురం పెడదాం" సరసమైన సమాధానం.

"నా వల్ల కాదు." అతడు.

"నా వల్ల అవు తది." ఆమె.

"ఈ పెళ్ళి కాదు. నాకు నువ్వు నచ్చలేదు."

"ఈ పెళ్ళి అవు తది. నాకు నువ్వు నచ్చావ్."

"అదంతాఅబద్ధం. నువ్వుఆడదానివి కాదు."

"అమ్మతోడు! నిజం నేను స్త్రీనే."

"నేను నమ్మను. నువ్వు -" అని ఆమె వైపు చూసేసరికి, ఆమె ఇతన్నే చూస్తున్నది. ఆమె అందంగా ఉంది. ఆమె ముఖంలో రాగం, ద్వేషం, కోపం ఏ భావమూ వ్యక్తం అవుతూ లేదు.

"నువ్వు, ఇంత వరకు విధించిన నిబంధనలన్నీ హాస్యానికే - అబద్ధాలే కదూ?" అని అడిగాడు.

"కాదు- అవన్నీ నిజం." ఆమె అంది.

"అయితే మన వివాహం జరుగదు."

"నేను?"

"నువ్వు నాకు వద్దు."

"మరో సారి ఆలోచించుకో"

"సారీ. ఇక ఆలోచించుకునేది, తల దించుకునేది ఏదీ లేదు. గుడ్‌బై. నమస్తే -"

"మళ్ళీ మనం కలుసుకుంటాం."

"కలుసుకోము."

"నా మాట తప్పదు."

"అయితే అది కలలోనే. గుడ్‌బై. ఇక సెలవు" అతడు వెళ్తున్నాడు.

ఆమె ఏమనుకుందో కాని, పక పక నవ్వింది. అతడు ఉలిక్కిపడి వెనుకకు తిరిగి చూశాడు. ఆమె నిర్మలంగా నవ్వుతున్నది. అతనికీ నవ్వు వచ్చింది. అయినా ఆపుకున్నాడు. నవ్వలేదు.

"నమస్తే. గుడ్‌బై. నిజంగా నువ్వు నాకు నచ్చలేదు." అన్నాడు మరోసారి. ఆమె ముఖంలో మార్పురాలేదు. అది వింతగా ఉంది

2005 రామాకవితల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కవిత.

## ఆమెని అలానే మిగలనివ్వండి!

ఆ రాకాసిని దరి చేరనివ్వకండి.....
పంటల్ని మంటలతో కాల్చేస్తూ
నేలతల్లి గుండెని ముక్కలుగా చేస్తుంటే
గాడి తప్పిన పల్లెజీవనంలో
పాడి పాడెక్కింది.....
పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న
'నగర్'ల జోరులో.....
నవనాగరికత హోరులో.....
పొలాలు పొలమారుతున్నాయి
గొంతులో వడ్లగింజలడ్డుపడి....
అంతా తలక్రిందులుగా కనిపిస్తుంటే
శీర్షాసనం వేస్తూ సగటు రైతు....
ధ్యానం.... అంతా శూన్యం......
ధ్యానం..... ఏదీ ప్రాధాన్యం?....
ఎవర్ని ఆదర్శంగా తీసుకుందాం?......
రత్నగర్భలో రత్నాలు తిని
జీర్ణించుకోవడానికి కవాతు చేయాల్సిందే.....
ఇక లేవండి..... నడుం కట్టండి......
పల్లె తల్లి ప్రాకృతిక ఆకృతి
వికృతించే వారిని విరోధించండి......
హరితవిప్లవం 'హరీ' అనకుండా
గ్రామీణ లహరిని ఆస్వాదించండి !

- గుండాన జోగారావు

అతనికి.

"నీకు మనసుకు కష్టంగా లేదా?"

"ఎందుకు?"

"నువ్వు నాకు నచ్చలేదు అన్నందుకు."

"అందుకెందుకు బాధ? మనసులోని మాట స్పష్టంగా చెప్పినందుకు అభినందిస్తున్న."

"సరే, మంచిదే. మరోసారి చెప్తున్నా, నువ్వు నాకు నచ్చలేదు."

"సంతోషం ! నా పెళ్ళికైతే రండి."

"పిలుస్తావా?"

"తప్పకుండా."

"సరే. నాకు నువ్వు నచ్చలేదని చెప్తా పెద్దవాళ్ళకు. నువ్వేం చెప్తావ్?"

"నచ్చావని."

"నా మాటే చెల్లుతది."

"కానీ - చూద్దాం."

ఇద్దరూ గది నుంచి బయటికి వచ్చారు. పరీక్షల రిజల్టు కొరకు విద్యార్థుల వలె పెద్దవాళ్ళ చూపులు.

"నాకు అమ్మాయి నచ్చింది" అన్నాడు వరుడు. పెద్దలు ఆనందపడ్డారు. పిల్లలు చప్పట్లు కొట్టారు. వరుడు వధువును చూస్తే నిశ్చలంగా ఉంది.

"నమ్మావ్ కదూ - నువ్వు నాకు నచ్చలేదంటే."

"లేదు!"

"ఎందుకు?"

"మీరు నుంచి నువ్వు అనే సంబోధనలోకి మీరు మారినప్పుడే నాకు తెల్సిపోయింది మనపెళ్ళి ఖాయమని."

అతడు కనుబొమలెగురవేసి "నీ నిబంధనలన్నీ ఉత్తవే కదూ!" అన్నాడు ఆశగా, మరోసారి.

"కాదు. అవన్నీ నిజమే" ఆమె నిశ్చయాత్మకంగా అన్నది.

"ఆ?" అనపోయి "సరే"! అని నెమ్మదిగా అన్నాడు కొత్త పెళ్ళికొడుకు.

ఆమె నవ్వింది. అతడూ నవ్వాడు. అది ఎందుకో తెలువకున్నా అంతా ఆ నవ్వులో శ్రుతి కలిపారు.


హరివిల్లు మాసపత్రిక

బాలలు రాసినవి

బాలలకోసం రాసినవి

ఇంద్రధనస్సుకు పంపండి.


## క్రేన్ కథోత్సవం - 2006 పోటీలలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు

1. తుపాకి : సర్వజిత్ , 2. పరధర్మం : యర్రమిల్లి విజయలక్ష్మి, 3. కంచిక చేరని కథ : కొట్టి రామారావు, 4. దాపరికం : మద్దెర్ల రమేష్, 5. పుచ్చుకొంటినమ్మ వాయినం : కె.యస్.రామచంద్రమూర్తి, 6. గౌరమ్మ : వల్లూరిపల్లి లక్ష్మి, 7. నీళ్ల బండి బిక్షాలు : పంగులూరి కృష్ణప్రసాద్, 8. నేను రచయిత్రిని కాదు : సోమంచి ఉషారాణి, 9. సీతాపతి చిప్పేగతి : పొన్నాడ సత్య ప్రకాష్, 10. ఓ శ్యామల కథ : రేణుకా అయోలా, 11. ఇవి జీవితాలే : వి. వెంకట్రావు, 12. విందు భోజనం : దావులూరి జయలక్ష్మి, 3. కవిగారి కాపురం : కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, 14. కొత్త వెలుగు : రావి పాటి ఇందిరామోహన్‌దాస్, 15. తోడొకరుండిన అదే భాగ్యమూ : పెబ్బిలి హైమవతి, 16. కొత్త దుప్పటి: కె.వి. రమణారావు, 17. నష్ట పరిహారం : అంబల్ల జనార్దన్.



రామచంద్రపురం మయూర కళా పరిషత్ ఆధ్వర్యంలో ప్రముఖ నాటక, సినీరచయిత భమిడిపాటి రాధాకృష్ణను సత్కరిస్తున్న ప్రముఖ కవి, సినీ గేయరచయిత, కాలమిస్టు అద్దేపల్లి దీపక్, త్రినాధరెడ్డి తదితరులు చిత్రంలో ఉన్నారు.